# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 20, జనవరి 2026


## మండల స్థాయి సీఎం కప్ పోటీలు

-కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో క్రీడా పోటీలు

- ఈనెల 20 నుండి 23 వరకు పోటీలు



2 లో..

# కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ బిఆర్ఎస్‌దే

- మంత్రుల మధ్య విభేదాలు సరిచేసుకో
- ఓర్వలేకనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవాకులు చెవాకులు
- బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ, మాజీ మంత్రి వనమా





2 లో..

కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో మేయర్ పదవిని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేసారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పెంచుకోవాలి
- వడ్డీలేని రుణాల పంపిణీలో ఎమ్మెల్యే పాయం



2 లో..

మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)-మహిళలు ఆర్థికంగా ఎదగాలని..స్వయం ఉపాధి ద్వారా ఆదాయాలను పెంచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని వేణు ఫంక్షన్ హాల్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో 225 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.72,78,405/- వడ్డీ లేని రుణాలను ఆయన పంపిణీ చేశారు.

## గ్రామపాలనలో సర్పంచ్ లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

- ప్రభుత్వ పథకాలు ప్రజల గడప గడపకు చేరే విధంగా కృషి చేయాలి
- సర్పంచ్ లు బాధ్యతతో పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి బాటలో నిలుస్తాయి
- ఖమ్మం టిటిడిసి సమావేశ మందిరంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు నిర్వహించిన శిక్షణ తరగతులలో పాల్గొని అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



2 లో..

## లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు



- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజా ప్రభుత్వం
- వ్యవసాయ రంగానికి 74 వేల 163 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం
- పేదల సంక్షేమానికి 47 వేల 710 కోట్లు ఖర్చు
- చింతకాని మండలం వందనం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం



2 లో..

# కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ బిఆర్ఎస్‌దే



సోమవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని తెలంగాణ భవన్లో జరిగిన నాయకులు కార్యకర్తల సమావేశంలో వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. బరిలో బిఆరఎస్ పార్టీ నిలుస్తుందని, ఎన్నికలంటే తమ పార్టీకి అగ్రభాగాన్ని నిలుస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి హింసను ప్రోత్సహిస్తున్నట్లుగా బిఆర్ఎస్ గద్దెల్ని కూల్చేయమనడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పడిన బకాయిల కార్డు (బాకీ కార్డ్)లతో పాటుగా బిఆర్ఎస్ పార్టీ మునిసిపల్ ఎన్నికల స్టిక్కర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. కాంగ్రెస్ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నాయకులు నెరవేర్చడం లేదని వారు నిశితంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ 76వేల కోట్లు, ఆడబిడ్డలకు రూ 62,500 కోట్లు, వృద్ధులు,దివ్యాంగులకు రూ 50వేల కోట్ల చొప్పున బకాయి పడిందని వివరించారు. అదేవిధంగా కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీల పంపిణీ,పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం జాడే లేదన్నారు. కౌలురైతులు, ఆటో కార్మికులు, నిరుద్యోగ యువతకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీదరించుకుంటున్నారని పేర్కొన్నారు. పార్టీ ప్రచురించిన డోర్ స్టిక్కర్లు, బాకీ కార్డులను గడపగడపకు అంటించి, ప్రతి ఓటరుతో మమేకమై కాంగ్రెస్ సర్కార్ తప్పిదాలను వివరించాలని కార్యకర్తలకు పిలునిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 40% పైగా సర్పంచులను గెలిపించుకున్నామని, ఈ ఉత్సాహంతో మనమందరం ముందుకు సాగుదామని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఇప్పుడొచ్చినా, ఆ తర్వాత జరిగినా, ఎప్పుడొచ్చినా కూడా మొత్తం 60 డివిజన్లలో బీఆరఎస్ విజయఢంకా మోగించడం ఖాయమని ధీమాగా చెప్పారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు చాలా మంది ఉత్సాహంతో ముందుకు వస్తున్నారని, గులాబీ కండువా కప్పుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని వారు వివరించారు. పోటీ చేసేందుకు ఆసక్తి కనబర్చే వారంతా పార్టీ జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, సర్వే వివరాల ఆధారంగా అభ్యర్థిత్వం ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలతో నిత్య సంబంధాలు కలిగిన, పలుకుపడి ఉన్న వారికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు నిర్ణయించిన నాయకులకు అభ్యర్థిత్వం లభిస్తుందన్నారు. బిఆర్ఎస్‌లో గ్రూప్ రాజకీయాలకు తావులేదని, వనమా వెంకటేశ్వర రావు, రేగా కాంతారావు, రవిచంద్రలకు ఎలాంటి వ్యక్తిగత ఏజెండా లేదని, అందరూ కూడా పార్టీ అధినేత కేసీఆర్ గ్రూప్ వారేనని స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాలు కూడా మొదలవుతున్నందున ముఖ్యమైన సందర్భాల్లో ఒకటి రెండు సార్లు ఢిల్లీ వెళ్లి వస్తానని, 24 గంటలు పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఈ మునిసిపాలిటీలో తిరిగి గులాబీ జెండా ఏగురవేసేందుకు పార్టీ శ్రేణులు అందరూ మరింత క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. పార్టీ నాయకులకు రవిచంద్ర, కాంతారావు, వెంకటేశ్వర రావులు స్టిక్కర్లు, బాకీ కార్డులు, ఓటర్ల జాబితాలు అందజేశారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ.. జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"..."జిందాబాద్ జిందాబాద్ బీఆరఎస్ జిందాబాద్","కారు గుర్తుకే మన ఓటు"అనే నినాదాలు మిన్నంటాయి. ఈ సమావేశంలో కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చెందిన ముఖ్య నాయకులతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపాలనలో సర్పంచ్ లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం సూర్య బ్యూరో :** గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవిని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకుని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరంలోని టిటిడిసీ సమావేశ మందిరం నందు జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు సోమవారం నుండి ఐదురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని గ్రామ పాలనలో సర్పంచ్ ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అందించవలసిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొంది సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత పోటాపోటీగా జరిగేవని, అలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని గెలవడం గొప్ప బాధ్యతను తెచ్చిపెడుతుందని గుర్తుచేశారు. గ్రామ పాలనలో పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన పరిపాలన అందించాలని సూచించారు.

గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని, గ్రామ ప్రజలు బయటకు వచ్చే సమయానికి ఊరంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులుగా కాక ప్రజల సేవకులుగా పనిచేస్తే గ్రామాల్లో సుస్థిర



అభివృద్ధి సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామ పంచాయతీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సర్పంచులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, శిక్షణా తరగతుల పర్యవేక్షకురాలు విద్యాలత, సంబంధిత శాఖల అధికారులు, ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ పోటీలు

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకముగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడ పోటీలలో భాగంగా మండలంలో క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు ఈనెల 20 నుండి 23 వరకు కబడ్డీ, ఖో-ఖో,వాలీబాల్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బి. బాలాజీ, ఎంపీడీవో సుభాషిని, ఎమ్మార్వో కృష్ణ సంయుక్తంగా సోమవారం ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలో క్లస్టర్ విభాగంలో ప్రశాంతినగర్ క్లస్టర్ స్థాయి పోటీలు ఈనెల 20,21 తేదీలలో సెంట్ జేవిఆర్, భారత్ పబ్లిక్ స్కూల్ లో, రుద్రంపూర్ క్లస్టర్ స్థాయి పోటీలు ఈనెల 22,23 న రుద్రంపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు జరగనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు తప్పనిసరిగా సీఎం కప్ పోర్టల్ లో తమ పేరును రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని తెలిపారు. గతంలో సీఎం కప్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు, (బాల బాలికలు) ఈ పోటీలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, స్టెల్లా తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వావలంబన సాధించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మృణాళ్ అక్షర్ ,మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, తహశీల్దార్ అద్దంకి నరేష్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేశ్, టౌన్ ప్రెసిడెంట్ శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు,పోలమూరు రాజు, ఈశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు



చింతకాని, ఖమ్మం సూర్య బ్యూరో : ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. 2500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కొదుమూరు - వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామని అన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, వీరి ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు.

కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాద యాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఇరిగేషన్ ఈఎన్సి రమేష్, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
మంగళవారం 20, జనవరి 2026

# పాలకుల నిర్లక్ష్యమే కొత్త గనులు రాకపోవడానికి కారణం

**– నూతన గనులను రప్పించి ఇల్లందును కాపాడుకుంటాం**
**– ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ కొరివి రాజకుమార్**




ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్):– తెలంగాణలోని కోల్బెల్ట్ ఏరియాలలో కొత్త బొగ్గు గనుల అనుమతులు రాకపోవడానికి ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యమేనని ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరివి రాజకుమార్ అన్నారు. సోమవారం నాడు స్థానిక విటల్ రావు భవన్ ఎఐటియుసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల మూలాన ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, దీన్ని అడ్డుకునేందుకు దశల వారి ఆందోళనకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం మూలాన సమస్త మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. పాలకుల పనితీరు అధికారుల నిర్లక్ష్యం మూలాన నూతన భూగర్భంలో ఏర్పాటు ఓసీలకు అనుమతులు రావడం ఆలస్యం అవుతుందన్నారు. డిమాండ్ కు తగినంత బొగ్గు ఉత్పత్తి నాణ్యత ధరలలో వ్యత్యాసం గుర్తించడంలో సమస్త అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలాన ఇతర ప్రాంతాల నుండి వినియోగదారులు బొగ్గు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో మంత్రులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ప్రస్తుత మార్కెట్ కు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి ధరలను నిర్ణయించి సంస్థ మనుగడకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు గనులకు పుట్టినిల్లు అయిన ఇల్లందు లో బొగ్గు గనులు అంతరించిపోయాయని మేనేజ్మెంట్ చెప్పడం సరి అయింది కాదని, కొత్త గనులు రప్పించి ఇల్లందును కాపాడుకునేందుకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కొయగూడెం, పూసపల్లి ఓసీలను ఏర్పాటు చేసి ఇక్కడ యువతకు ఉపాధి కల్పించేందుకు మినీ థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడంలో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వం పై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ,బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్, బానొత్ బాలాజీ, గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు గుగులొత్ కృష్ణ, పిట్ కార్యదర్శి దాట్ల వేంకటేశ్వర్లు, దాట్ల శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సంచలన కథనాలకు నిదర్శనం.. సూర్య పత్రిక

**– డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి**





మణుగూరు ఆర్ సి సూర్య ఆర్సి (మేజర్ న్యూస్): ఇరవై సంవత్సరాలుగా ప్రజా సమస్యలను నిత్యం ప్రచురిస్తూ వాటిని ప్రభుత్వం పరిష్కరించే దిశగా ప్రముఖ దినపత్రిక సూర్య దూసుకుపోతున్నదని మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను డిఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు.సంచలన కథనాలకు నిదర్శనంగా..నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తోందన్నారు.ఈ సందర్భంగా సూర్య దినపత్రిక యాజమాన్యానికి,సిబ్బందికి,జర్నలిస్టులకు మరియు సూర్య పాఠకులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్,కార్యదర్శి మార్తి శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వన్నం కృష్ణ మోహన్ లు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1 నుండి..ఓపెన్ ఆక్షన్ క్రికెట్ టోర్నీ

**– టోర్నీ బ్రోచర్,ట్రోఫీ ని ఆవిష్కరించిన డిఎస్పీ**

మణుగూరు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్):లక్ష్మీ మెమోరియల్ సీజన్ 2 ,ఓపెన్ ఆక్షన్ క్రికెట్ టోర్నీ వచ్చే నెల ఒకటో తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో.. టోర్నీ బ్రోచర్,ట్రోఫీ ని సోమవారం మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని తద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉండొచ్చన్నారు.ఎటువంటి వివాదాలకు తావు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నీలు నిర్వహించుకోవాలని కోరారు.మణుగూరు నేతాజీ క్రీడా మైదానంలో రెండోసారి వరుసగా జరిగే లక్ష్మీ ప్రీమియర్ లీగ్ టోర్నీ క్రీడా కారుల ఆక్షన్లు ఈ నెల 26 న ఉంటాయని..టోర్నీలో ఆడే క్రీడాకారులు రూ,150 లు చెల్లించిన వారు వేలంలో పాల్గొంటారన్నారని నిర్వాహకులు ఉమామహేశ్వరరావు,శశి కుమార్,నాగరాజు లు తెలిపారు.పన్నెండు నుండి పదహారు మాత్రమే ఫ్రాంచేసీలు ఉంటాయన్నారు.విన్నర్స్ కి ట్రోఫీతో పాటు,రూ,30 వేలు, రన్నర్స్ కి ట్రోఫీతో పాటు రూ,20 వేల నగదు అందించనున్నామన్నారు.పూర్తి వివరాలకు..9949100250,8866997333,9505333271 నెంబర్లను సంప్రదించాలని ఉమ కోరారు.బ్రోచర్,ట్రోఫీ ఆవిష్కరణలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్,కార్యదర్శి మార్తి శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వన్నం కృష్ణ మోహన్, సీనియర్ జర్నలిస్ట్ పొనగంటి కృష్ణలు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ పోతు పురుషోత్తం కాంగ్రెస్ గూటికి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ పోతు పురుషోత్తం సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పోతు పురుషోత్తంకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోతు పురుషోత్తం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలకు లోబడి పార్టీకి నిజాయితీతో నిబద్ధతతో పనిచేస్తానని త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ , కాంగ్రెస్ నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి, ఎస్కే మసూద్, రావి రాంబాబు ,ఎండి గౌస్ బాషా, అబ్దుల్ సలాం, అన్వర్, శిరసాని శ్రీకాంత్, మేరెడ్డి జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఆశావాహుల సందడి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )–భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా ఏర్పడునున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ కార్యాలయం ఆశావాహులతో సందడిగా నెలకొని ఉంది.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 54 డివిజన్ నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శిరసాని శ్రీకాంత్ తన శిరసాని విజయలక్ష్మి తరపున కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.సోమవారం ఉదయం కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న కు తమ దరఖాస్తు అందజేశారు.51 డివిజన్ తరపున సీనియర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ సలాం మరియు మరియు కాంగ్రెస్ నాయకులు సామాజిక నిర్వాహకులు మొహమ్మద్ అన్వర్ గారు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేశారు.ఈ సందర్భంగా సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆశావాహులు ఇచ్చిన దరఖాస్తులను త్వరలో స్క్రూట్ నీకోసం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి పంపించనున్నామని తెలిపారు పిసిసి ఆదేశాల మేరకు తమ నడుచుకుంటామని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామని ,కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదామని తెలిపారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

**– 7వ వార్డును సమస్య రహిత వార్డుగా తయారు చేస్తా**
**– టిడిపి నేత ముద్రగడ వంశీ**

ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) –రానున్న ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో ఏడవ వార్డు అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నారని, ప్రజలు ఆశీర్వదిస్తే వార్డును సమస్య రహిత అవార్డుగా తయారు చేస్తారని తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్రగడ వంశీ అన్నారు. సోమవారం నాడు వార్డులోని గడప గడప తట్టి ప్రతి ఓటరును కలిశారు. గత ఎన్నికల్లో తాను స్థానికంగా ఉన్నప్పటికీ రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో రెండుసార్లు వేరే వార్డు నుండి పోటీ చేయడం జరిగిందని, ఈసారి స్థానికంగా ఏడవవార్డు లో అవకాశము రిజర్వేషన్ జనరల్ రావడంతో పోటీ చేస్తున్నట్టు తెలిపారు. 7వ వార్డులో నిరంతరం అందుబాటులో ఉంటూ చాలావరకు సహాయ సహకారాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని కౌన్సిలర్ గా గెలిస్తే తప్పకుండా వార్డు సమస్యలు పరిష్కరిస్తానని ఒకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. అవకాశవాదులు ఎన్నికల్లో గెలవగానే ప్రజా సమస్యలను గాలికి వదిలి తమ తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఓటర్లను పావులుగా వాడుకుంటారని అన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ వార్డులో సమస్యలు రాకుండా చేస్తానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి దేశవత్ శ్రీహరి, టీడీపీ సీనియర్ నాయకులు కారు నర్సన్న, అయ్యోరి నాగరాజు,దాసరి గోపాలకృష్ణ,కడారి నటరాజ్, గోగేలా రాజేష్, దేవరకొండ నవీన్,ముక్కు శ్రీవెద్, బాసాని నవీన్,బాసాని ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 20, జనవరి 2026

# మేడారం వెళ్లలేని భక్తులకు ఇంటి వద్దకు వనదేవతల బంగారం

## – ఆర్టీసీ వినూత్న ప్రయత్నం



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) -ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగుతున్న నేపథ్యంలో అమ్మవార్లకు బంగారం (బెల్లం) సమర్పించాలనుకునే భక్తుల కోసం టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సేవలను ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ మేనేజర్ ఏ. సరి రామ్ ఒక ప్రకటనలో తెలిపారు.అయితే వివిధ కారణాల వలన మేడారం వెళ్లలేని భక్తులకు బంగారం ప్రసాదమును ఇంటి వద్దకే చేర్చుటకు టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ తగు ప్రణాళికలు సిద్ధం చేసిందని పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన పోస్టర్ను సోమవారం ఖమ్మం నూతన బస్టాండ్ లో ఆవిష్కరించారు.దేవాదాయ శాఖ సహకారంతో మేడారం అమ్మవార్ల బంగారం తో పాటు దేవతల ఫోటో, పసుపు, కుంకుమలు కూడా అందజేయడం జరుగుతుందని ఇందుకుగాను భక్తులు రూ 299/- చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. బంగారం బుకింగ్ కొరకు వెబ్సైట్లో లాగిన్ ద్వారా లేదా సమీపంలోని ఆర్టీసీ లాజిస్టిక్ కౌంటర్లు యందు అమ్మవార్ల బంగారం బుక్ చేసుకోవచ్చని తెలిపారు. సమాచారం కొరకు ఖమ్మం ఆర్ ఎం ఈ :9154298582, ఖమ్మం డి ఎం ఈ :9154298583. సత్తుపల్లి మరియు మధిర డిఎంఈ :9154298585 కొత్తగూడెం మరియు ఇల్లందు డిఎంఈ 9154298582, భద్రాచలం, మణుగూరు డిఎంఈ 9154298586 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, ఆర్టీసీ సిబ్బంది ఎం. రవీంద్రనాథ్ లాజిస్టిక్స్ మార్కెటింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# 44వ డివిజన్ ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)** -కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్లో బీజేపీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది.44వ డివిజన్ కార్పొరేటర్గా పోటీ చేయబోతున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు సోమవారం శ్రీనగర్ కాలనీలోని తన స్వగృహం నుండి గాంధీనగర్ వరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 44వ డివిజన్లో ప్రజల నుండి బీజేపీకి అనూహ్యమైన స్పందన లభిస్తోందని, ప్రజలు స్వచ్ఛందంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఆదరిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి అంటేనే బీజేపీ.. బీజేపీ అంటేనే అభివృద్ధి అని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో "సబ్కా సాథ్ -సబ్కా విశ్వాస్ - సబ్కా వికాస్" నినాదంతో దేశ ప్రజలందరినీ సమాన దృష్టితో చూస్తూ, భారత్ను ప్రపంచంలోనే అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చేస్తున్న పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. పాల్వంచ పట్టణంలో గత సుమారు 27 సంవత్సరాలుగా మున్సిపల్ ఎన్నికలు లేకపోయినా, ఎన్నికలు ఉన్నా లేకున్నా మున్సిపల్ పరిధిలోని అనేక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన చరిత్ర తమదని తెలిపారు. ప్రచారంలో ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేస్తూ, ఆశీర్వదిస్తున్నారన్నారు. పాల్వంచ మున్సిపల్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు లేని ప్రాంతాలు, పారిశుధ్య లోపం ఉన్న ప్రాంతాల్లో గత పది సంవత్సరాలుగా మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి రోడ్లు, కాలువలు, వీధి దీపాలు మరియు పారిశుధ్య పనులు చేయించినందుకు ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఆశీర్వదిస్తున్నారని చెప్పారు.44వ డివిజన్లో బీజేపీ జెండా ఎగరటం ఖాయం అని పొనిశెట్టి వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు బుడగం రవి కుమార్,గార్లపాటి కిరణ్, ఆగారెడ్డి రాంరెడ్డి ,డి కిన్నెర శ్రీను, కొత్తపల్లి విజయ్, బొల్లెపోగు నాగేశ్వరావు, బాబు, అశోక్, ప్రశాంత్, లక్ష్మణ్, సంతపల్లి శేఖర్, బాలాజీ నాయక్, వరలక్ష్మి, సునీత, రమణ,లక్ష్మి, మంగ పాల్గొన్నారు.

# నూతన గురువు ఫాదర్ అరుణ్ మాసోత్సవ వేడుకలు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని రోమన్ కతోలిక మిషన్ పునీతులు పౌలు, పేతురు చర్చిలోని సోమవారం గురుపట్టాభిషేకం పొందిన నూతన అభిశక్త ఫాదర్ గబ్బేట అరుణ్ కుమార్కు సంఘస్తుల ఆధ్వర్యంలో పూజావస్త్రాన్ని బహుకరించడం జరిగిందని విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ సిద్దెల జేసు ప్రసాద్ ఎస్సిజే తెలిపారు. ఈమాసోత్సవ వేడుక గురుపట్టాభిషేకం నేటితో నెలరోజులు పూర్తి చేసుకోవడంతో, పలుచర్చిల్లో పనిచేసిన గురువుగా ఆహ్వానించడం జరిగిందన్నారు. క్రైస్తవ భక్తులకు దివ్యబలపూజ సమర్పించారు. ఉమ్మడి ఖమ్మం జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్ సులోచన భరత్ శ్రీచిల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలోని గురువును ఘనంగా సన్మానించారు. పరిచర్యల గురించి ప్రేమ, దయ, కారుణ్యం, సహనం, ఓర్పు, పట్టుదల, క్రీస్తు ప్రభువు పట్ల భయభక్తులు విశ్వాసం నమ్మిక ఉన్నప్పుడు ఎన్నోదీవెనలు ఆశీర్వాదాలు కలుగుతాయని క్రైస్తవ విభక్తులకు బోధించారు. పునీతులవలె సర్వమానవాళి ప్రజలందరూ సన్మార్గంలో నడవాలని నిన్నువలే నీపొరుగువారిని ప్రేమించాలని, మోక్షమార్గం వెళ్లాలంటే భూలోకంలో పుణ్యకార్యాలు, అన్నదానాలు, దైవకార్యాలను చేయడంతో పాటు ఆధ్యాత్మికంగా, విశ్వాసాలతో, నమ్మకంగా ఆదేవాది దేవుడిని నమ్మి ప్రార్థనలు చేయాలని పాదర్ అరుణ్ కుమార్ ప్రసంగించారు. విచారణ ఆళ్ళపల్లి, మర్కోడు, జిన్నెలగూడెం, గుండాల,పలు గ్రామాల్లో ఆర్సిఎం చర్చివిశ్వాసులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దీన సేవసభ సిస్టర్స్ ప్రశాంత, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్, ఉపదేశి కిరణ్, అంతోనీ, నాగేశ్వరరావు, సంఘ నాయకులు కామల్ల రాంబాబు, నాగేశ్వరరావు, రామ్మూర్తి, రాములు యూత్ బొబ్బిలి జీవన్, మద్దెల నవీన్, పరమ జోజి, సృశిల్, శివాజీ, మరియదళం సులోచన, రుక్మిణి, లలిత, అన్నపూర్ణ, రాజి, మంగ, ఏసుమని, లక్ష్మీ సుందరమ్మ, పార్వతి, జయమ్మ, సునీత,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలో కాంస్య పతకం సాధించిన శైలేష్

## -అభినందించిన డివైఎస్ఓ పరంధామ రెడ్డి



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- అదిలాబాదులో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నందు 11వ సబ్-జూనియర్ అథ్లెటిక్స్ మీట్--2026 (తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్)లో అండర్-12 బాలుర విభాగంలో బ్యాక్ త్రో పోటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బి. శైలేష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని సాధించి అందరి ప్రశంసలు అందుకున్నాడు. శైలేష్ స్థానిక ప్రకాశం స్టేడియంలో కోచ్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూన్నాడు.ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా కార్యాలయ అధికారి పరంధామ రెడ్డి శైలేష్ను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్ నాగపురి రమేష్ కూడా క్రీడాకారుడికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోచ్లు డి. మల్లికార్జున్ రావు, డి. సుష్మ భాయ్ పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

## -పోలీస్ అధికారులంతా బాధ్యతగా పనిచేయాలి

## -శాంతి భద్రతలకు విఘాతం కలిస్తే కఠిన చర్యలు

## -నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) - రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు, సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరని, ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని తెలిపారు.

### -పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల ఫైళ్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. న్యాయాధికారులతో సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడి తమ డబ్బును కోల్పోకుండా, నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రౌడీ షీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి రవాణా, మట్కా, పేకాట, కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి హాట్ స్పాట్స్ నందు నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ - అలైవ్" కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఫోక్సో కేసుల్లోని నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి చంద్రభాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్, సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనవరి 26 నాడు కలెక్టర్ సందేశం తయారి నిమిత్తం ప్రతి శాఖ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలు క్లుప్తంగా అందించాలని అన్నారు. ఏన్కూరు మండలానికి చెందిన మంగిలాల్ ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ నియమాలకు వ్యతిరేకంగా నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆం ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎల్ఐపి భూ సేకరణకు గ్రామసభ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
సీతారామ ప్రాజెక్టు కాలవ నిర్మాణ పనుల కు పెనుబల్లి మండలంలోని చౌడవరం గ్రామంలో సోమవారం రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించారు. పెనుబల్లి మండల తహసిల్దార్ వీరభద్ర నాయక్ ఆధ్వర్యంలో కె. దబ్బు చౌడారం రెవెన్యూ పరిధిలోని సీతారామ లిఫ్ట్ నీటిపారుదల ప్రాజెక్టు 13 ఎకరాల 35 కుంటలు అవసరమైన భూమిని గుర్తించారు. భూమి సేకరణకు గ్రామసభ నిర్వహించి భూ నిర్వాసితుల రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టారు. సీతారామ లిఫ్ట్ నీటిపారుదల ప్రాజెక్టుకు అవసరమైన 13 ఎకరాల 35 కుంటల భూమికి సంబంధించిన 29 మంది రైతులతో గ్రామ సభ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టి అధికారులు ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ, ఆర్ ఐ పూర్ణచంద్రరావు, సర్వేయర్ ఈశ్వరి, సర్పంచ్ కానితి చంద్రావతి, సర్పంచ్ ఉప సర్పంచ్ భోగి హనుమంతరావు, రైతులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ లో అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఖమ్మంకు చెందిన ఓ వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం అకాల మరణం చెందారు. వృద్ధురాలి భర్త కు అంత్యక్రియలు చేసే ఆర్థిక స్థోమత లేక పోవడంతో,స్థానికుల సమాచారం మేరకు ఫోన్ ద్వారా బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలును సంప్రదించారు.తమ దంపతులకు కుటుంబ సభ్యులు ఎవ్వరు లేరని చెప్పడంతో,బాలు చలించిపోయారు.దింతో ఏమాత్రం ఆలోచించకుండా బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరణించిన వృద్ధురాలి పార్థివదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ నుంచి వాహనంలో ఖమ్మం మున్నేరు కాల్వ ఒడ్డు హిందూ స్మశాన వాటికకు తీసుకొచ్చారు.అక్కడ మున్సిపల్ కార్పోరేషన్ స్మశాన వాటిక ఇంచార్జ్ జవాన్ గా వ్యవహరించే పల్లె పుల్లయ్య సహకారంతో వృద్ధురాలి అంత్యక్రియలను ట్రస్ట్ సొంత ఖర్చులతో నిర్వహించారు.బాలు చారిటబుల్ ట్రస్ట్ ను ఈసందర్భంగా పలువురు అభినందించారు.ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సిహెచ్.ప్రవళిక, పి.వేణు,కె.సైదులు, సీతారాములు, గట్టికొండ చుక్కయ్య,కాశయ్య పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**-తాండ్ర వినోద్ కుమార్.**



**ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్ :-**
ఆదివారం జరిగిన సిపిఐ సభ లో కూనంనేని సాంబశివ రావు చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారాహిత్యమైనవి, అనుచితమైనవి మరియు రాజకీయ నిరాశను స్పష్టంగా ప్రతిబింబించేవిగా ఉన్నాయని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేసిన నాయకుడిగా, అలాగే ఆయన ప్రాతినిధ్యం వహించే అసెంబ్లీ నియోజకవర్గం ఈ పార్లమెంటు పరిధిలోనే ఉన్న నేపథ్యంలో, ఈ విధమైన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, రాజకీయ సంస్కృతికి పూర్తిగా విరుద్ధమని స్పష్టంగా చెబుతున్నాను.ఈ వ్యాఖ్యలు ఒక సిద్ధాంతపరమైన విమర్శ కాదు -ఇవి పూర్తిగా రాజకీయ నిరాశ నుంచి వచ్చిన ఆవేదన మాత్రమే.గత పదేళ్లుగా దేశాన్ని అభివృద్ధి, స్థిరత్వం, భద్రత వైపు నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతున్న నేపథ్యంలో, కొన్ని రాజకీయ శక్తులు తమ అసహనాన్ని ఈ విధమైన వ్యాఖ్యల ద్వారా వ్యక్తపరుస్తున్నాయి. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో దేశ భద్రతకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న కఠినమైన, విజయవంతమైన చర్యలు - ముఖ్యంగా ఇటీవల జరిగిన కీలక భద్రతా ఆపరేషన్లు - దేశ శత్రువులకు గట్టి హెచ్చరికగా నిలిచాయి. ఈ విజయాలు కొంతమంది లో తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయి. వాదనలు తీరిపోయినప్పుడు - దూషణలకు దిగుతారు.సిద్ధాంతాలు విఫలమైనప్పుడు - వ్యక్తిగత వ్యాఖ్యలకు పాల్పడతారు. రాజకీయ ప్రాధాన్యత తగ్గినప్పుడు - సంచలనాలకు ప్రయత్నిస్తారు. తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతులు. అభివృద్ధి కోసం పనిచేసే పాలన ఏదో, నిరాశతో నెగెటివిటీని వ్యాప్తి చేసే రాజకీయాలు ఏవో ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు.కూనంనేని సాంబశివ రావు తమ వ్యాఖ్య లను వెంటనే ఉపసంహరిం చుకుని, ప్రజాజీవితంలో ఉన్న నాయకులు మాటల పట్ల ఎంత బాధ్యత వహించాలో ఆలోచించాలని నేను కోరుతు న్నాను.ఈ రోజు భారత్ ఐక్యత, ధైర్యం, స్పష్టమైన నాయకత్వంతో ముందుకు సాగుతోంది. నిరాశతో చేసిన వ్యాఖ్యలు దేశ ప్రగతిని ఏమాత్రం ఆపలేవు.ప్రజల తీర్పు ఇప్పటికే స్పష్టంగా వెలువడిందని అభివృద్ధి, భద్రత, స్థిరత్వం వైపేనని తాండ్ర వినోద్ రావు అభిప్రాయపడ్డారు

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-నేడు మధిరలో షుగర్ వ్యాధిపై ఉచిత వైద్య శిబిరం**
**-అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
యూకే ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటలకు దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో షుగర్ వ్యాధిగ్రస్తులకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, నిర్వాహకులు సినీ నటుడు కృష్ణంరాజు కుమార్తె ప్రసీద తెలిపారు. ఈరోజు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ యువనేత మల్లు సూర్య విక్రమాదిత్య తో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. ప్రపంచం లోనే ప్రముఖ షుగర్ సర్జన్ డాక్టర్ ఖ్యాతిగాంచిన డాక్టర్ వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి అపోలో ఆస్పత్రికి చెందిన 10 మంది డాక్టర్లు, ఖమ్మం నుండి మరో 20 మంది డాక్టర్లు హాజరు కానున్నారని వారు తెలిపారు. షుగర్ వ్యాధి నిర్ధారణ అనంతరం అవసరమైన ఉచితంగా ఆపరేషన్ చేయటం జరుగుతుందని వారు తెలిపారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించి క్రీడలను ప్రోత్సహించాలి

**-గుడిపూడి - బోడపట్ల**




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్ఎస్పీ గ్రౌండ్ లో స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, బోడపట్ల రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని వారు అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించి క్రీడలను ప్రోత్సహించాలని వారు కోరారు.కులమతాలకు అతీతంగా సమాజంలో స్నేహాలని, బంధుత్వాలను కలుపుతాయని వారు అన్నారు. జనవరి 16- 19 తేదీల్లో జరిగిన టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాల్గొన్న క్రీడాకారులకు విజేతలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ప్రథమ బహుమతి : వహీద్, కిన్నెర లక్ష్మణ్, హరీష్ద్వితీయ బహుమతి : రాజేంద్రప్రసాద్, భాస్కర్, సుభహాన్ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మేడా వెంకటేశ్వర్లు, గోపి, ఉప్పల రమేష్, సంపత్, సతీష్, ఉసేన్, కిషోర్, అశోక్, చిన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 20 జనవరి 2026

# 1380 కోట్లతో 81 సోలార్ గ్రామాల ఏర్పాటుకు చర్యలు.....

-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

-సోలార్ రూఫ్ టాప్ ద్వారా గ్రామస్తులకు ఆదాయం

-పంట పొలాల్లో మిగిలిన గడ్డి కాల్చొద్దు

-బోనకల్ మండలంలోని రావినూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ప్రారంభించి, గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం















**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్ర ప్రభుత్వం 1380 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా 81 సోలార్ గ్రామాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం బోనకల్ మండలంలోని రావినూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి, రెడ్కో సీఎండి ఏ. శరత్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి ప్రారంభించి గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిపై ప్రభుత్వం పూర్తి ఖర్చు భరిస్తూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి ఉత్పన్నమైన విద్యుత్తును సొంత అవసరాలకు వినియోగించుకుంటూ, మిగిలింది గ్రిడ్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద 1380 కోట్ల ఖర్చుతో 81 సోలార్ గ్రామాలను తీసుకోవడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలు ఉండగా, అందులో బోనకల్ మండలంలో ఉన్న అన్ని 22 గ్రామాలను 306 కోట్లతో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేశామని అన్నారు. 24 కోట్ల రూపాయలతో రావినూతల గ్రామంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సోలార్ రూఫ్ టాప్ సంవత్స రానికి 14 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, అవసర మైన విద్యుత్ మనం విని యోగి ంచు కొని, మిగిలినది గ్రిడ్ కు అమ్ముకుంటే ప్రభుత్వం యూనిట్ కు 2 రూపాయల 57 పైసల చొప్పున చెల్లించడం జరుగుతుందని అన్నారు.గతంలో ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించేవారని, నేడు అదే విద్యుత్ శాఖ ప్రజలకు నగదు చెల్లించేలా పథకాన్ని రూపొందించామని అన్నారు. ఈ పథకాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని, అవసరం మేరకు మాత్రమే కరెంట్ వాడుకుంటూ మిగిలిన విద్యుత్తు అమ్మడం ద్వారా ఆదా యం పొందాలని డిప్యూటీ సీఎం సూచించారు.బోనకల్ మండలంలో ప్రతి రైతుకు వ్యవసాయ పంప్ సెట్ లు కూడా సోలార్ ద్వారా నడిచేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పంట ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా కూడా రైతులు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టామని అన్నారు. సోలార్ పంప్ సెట్ ను షెడ్ లా కూడా ఉపయోగ పడుతుందని అన్నారు. పంట పొలాల్లో మిగిలిపోయిన గడ్డిని కాల్చి వేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని, రైతులు ఎవరు దయచేసి పొలాలకు నిప్పు పెట్టవద్దని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పర్యావరణ కాలుష్యం వల్ల మన జీవనానికి ప్రమాదం ఏర్పడుతుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఎసచవతీతీచ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోరుకు 'కమలం' సై

- కాంగ్రెస్ వైఫల్యాలే అస్త్రాలుగా బీజేపీ సమరశంఖం

- అడ్రస్ లేని గ్యారెంటీలు.. అసహనంలో సీఎం

-మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ వ్యూహరచన

- మీడియా సమావేశంలో బిజెపి నేతలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రాష్ట్రంలో రానున్న ప్రతిష్టాత్మక మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన వ్యూహాలకు పదును పెట్టింది. ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన 'మున్సిపాలిటీ ఎన్నికల విజయ సంకల్ప సమ్మేళనం' వేదికగా బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎన్నికల సమరశంఖం పూరించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ యంత్రాంగం సిద్ధంగా ఉందని రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా ఇంచార్జి బద్దం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా బీజేపీ తన క్షేత్రస్థాయి బలాన్ని నిరూపించుకుందని, గ్రామ పంచాయతీ ఫలితాలు కేవలం ఆరంభం మాత్రమేనని నేతలు ఉద్ఘాటించారు. రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం నుండి బీఆరచవతీతీచస్ కనుమరుగైందని, ఆ పార్టీ త్వరలోనే ముక్కలవ్వడం ఖాయమని జోస్యం చెప్పిన నాయకులు, భవిష్యత్తులో పోటీ కేవలం కాంగ్రెస్, బీజేపీల మధ్యే ఉంటుందని తేల్చిచెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే ప్రధాన అజెండాగా ఈ సమావేశం సాగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ చేస్తున్న ఢిల్లీ పర్యటనలపై బీజేపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన పర్యటనలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదని, కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికేనని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పంపించే యూరియాను సైతం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్ చేస్తూ రైతులను ఇబ్బందుల పాలుచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, గత 11 ఏళ్లలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 12 లక్షల కోట్లతోనే ఇక్కడ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. రేషన్ షాపుల్లో కేంద్రం ఇచ్చే బియ్యానికి సీఎం ఫోటో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తోందన్న తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, వాస్తవాలను వివరించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.సమావేశంలో మాట్లాడిన బీజేపీ నేత పొంగులేటి రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి వైఖరిపై విరుచుకుపడ్డారు. అధికారంలోకి వచ్చేందుకు ఆనాడు ఆర్భాటంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయాయని ఎద్దేవా చేశారు. రైతులకు భరోసా లేదని, యువతకు ఉపాధి, మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ముఖ్యమంత్రి బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. పాలన గాడి తప్పడంతో సీఎం రేవంత్ రెడ్డిలో అసహనం పతాక స్థాయికి చేరిందని, అందుకే సీపీఐ శతవార్షికోత్సవ వేదికను కూడా తన రాజకీయ ఆక్రోశాన్ని వెళ్లగక్కడానికి వాడుకున్నారని విమర్శించారు. ఒకప్పుడు వర్గ పోరాటాలు, సిద్ధాంతాల గురించి మాట్లాడిన కమ్యూనిస్టులు నేడు కేవలం ఉనికిని కాపాడుకోవడం కోసం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని, వారు 'పొలిటికల్ కమర్షియల్ అవుట్?ఫిట్లు'గా మారిపోయారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.సర్దార్ పటేల్ లాంటి మహనీయుడిని విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. మన భవిష్యత్తు బాగుండాలన్నా, పట్టణాలు అభివృద్ధి చెందాలన్నా, పేదలకు ఇళ్లు, ఆరోగ్య భద్రత దక్కాలన్నా అది డబుల్ ఇంజిన్ సర్కార్?తోనే సాధ్యమని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుని కాషాయ జెండాను రెపరెపలాడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు బిజెపి రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసుదేవరావు మీడియా ఇంచార్జ్ డాక్టర్ నెల్లూరు బెనర్జీ పాల్గొన్నారు....

సూర్య

www.suryaa.com

మంగళవారం 20 జనవరి 2026

# ఆకాశ్ ఆలోచనకు ఫిల్మ్ ఫెస్టివల్ ఫిదా

-ప్రపంచ ఫిల్మ్ ఫెస్టివల్ కు లూనా ఎంపిక

-ఫిబ్రవరి నెలలలో ఢిల్లీ లో ప్రదర్శన

-సంతోషం లో ఆకాశ్ కుటుంబం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

చిన్న వయసు నుంచే తన ఆలోచనలకు ఆవిష్కరణలు చేస్తూ చివరికి ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఖమ్మం యువకుడి ప్రతిభ పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి ఒకవైపు విద్యభ్యాసం కొనసాగిస్తున్నాయి మరోవైపు తన ఆవిష్కరణలకు పదులు పెట్టి ఏకంగా ప్రపంచ స్థాయిలో నేను సైతం అంటూ వెలుగులోకి వచ్చిన ఖమ్మం కుర్రాడి ప్రతిభకు ప్రశంసలు లభిస్తున్నాయి పూర్తి వివరాల్లోకి వెళితే ఖమ్మం నగరానికి చెందిన గోగినేని ఆకాష్ ప్రాథమిక విద్య ఉన్నత విద్య ఇంటర్ తో పాటు ఇంజనీరింగ్ పూర్తి చేసి ఇటీవల పీజీ విద్యాభ్యాసం కోసం అమెరికా వెళ్లడం జరిగింది అయితే చిన్నతనం నుంచే ఆవిష్కరణలకు అలవాటు పడిన ఆకాష్ తనకున్నటువంటి సాంకేతిక పరిజ్ఞానం దూరదృష్టి ఫలితంగా ఓ గొప్ప ఆవిష్కరణ చేశాడు తన చేతి రాతతో ఆర్టును గీసి సాంకేతికంగా ఆ బొమ్మకు ప్రాణం పోసి నాలుగు నిమిషాల నిడివి గల వీడియోను రూపొందించి భావితరాలకు సందేశాత్మక చిత్రం రూపొందించాడు మానవుడు భూమిపైనే కాకుండా ఆకాశంలో సైతం అద్భుతాలు చేస్తే ఫలితంగా భావితరాలకు ఎలాంటి ప్రయోజనం ఉంటు oదో ఈ చిత్రం ద్వారా చాటి చెప్పాడు లూనా అనే




పేరుతో రోబో ఎక్స్ ప్లోజర్ తయారుచేసి దానికి లూనా నామకరణం చేసి రూపొందించిన వీడియోను అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ కు పంపించడం జరిగింది

### 60 దేశాలు వెయ్యి చిత్రాలు

ప్రపంచ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శన దేశ రాజధాని న్యూఢిల్లీలో ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు జరగనుంది ఇందుకు సంబంధించి ఇప్పటికే నిర్వాహకులు ప్రపంచవ్యాప్తంగా సందేశాత్మకమైన షార్ట్ ఫిలిం లను పోటీలకు ఆహ్వానించారు అందుకు అనుగుణంగానే ప్రపంచవ్యాప్తంగా 60 దేశాల నుంచి సుమారు వేయి చిత్రాలు ఫిలిం ఫెస్టివల్ కు పోటీ పడటం జరిగింది వివిధ దేశాల నుంచి వచ్చిన షార్ట్ ఫిలిం నుండి పరిశీలించిన నిర్వాహకులు వాటిలో నుంచి కొన్నింటిని మాత్రమే ప్రదర్శకు అనుమతి ఇవ్వడం జరిగింది ఈ సంవత్సరం ఢిల్లీలో జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్(జేఐఎఫ్ఎఫ్) న్యూఢిల్లీ ఫిలిం ఫెస్టివల్ (ఎన్డీఎఫ్ ఎఫ్) రెండు రకాల ఫిలిం ఫెస్టివల్ జరగనున్నాయి ఈ రెండు పోటీలకు ఆకాష్ రూపొందించిన లూనా షార్ట్ ఫిలిం ఎంపిక కావడం విశేషం.

### లూనా కథా నేపథ్యం

లోన అనగానే సాధారణంగా అంతరిక్ష ప్రయోగాలకు ఉపయోగించడం జరుగుతుంది భూమి నుంచి రాకెట్ లో స్పేస్ కి వెళ్ళిన వ్యోమగాములు లోన సహాయంతో తమ పరిశోధనలు చేస్తుంటారు అయితే ఆకాష్ రూపొందించిన లోన భవిష్యత్తు కాలంలో అంతరిక్ష ప్రయాణంలో




సుమారు 1000 ఒక వంద సంవత్సరాల తర్వాత అంతరిక్షంలో ఏం జరగనుంది అప్పటికే అంతరించిపోయిన జీవాన్ని మళ్లీ సృష్టించేదుకు లోన చేసే ప్రయత్నం ఈ నాలుగు నిమిషాల నిడివి గల వీడియోలు చూపించడం జరిగింది అంతరిక్షంలోకి వెళ్లిన లోన ప్రయోగం చేస్తున్న సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను సైతం ఈ ఫిల్ములో ఆకాష్ కళ్లగట్టినట్టుగా చూపెట్టడం విశేషం ఓరియన్ అనే గ్రహంలో అగ్నిపర్వత గుహలు ఆకాశ తిమింగలాల అవశేషాలు రహస్యమైన ఎనర్జీ ప్రాంతాలను ప్రమాదకరమైన భూభాగాలు ఇలా ఏడు రకాల విచిత్రమైన సవాళ్లను ఎదుర్కొంటూ లోన సాధించిన అద్భుత ప్రగతి ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది

### ఆకాష్ ప్రతిభకు సర్వత్రా హర్షాతిరేకాలు

చిన్నతనం నుంచి సినిమాలపై ఆసక్తి కలిగిన ఆకాష్ అమెరికాలో ఎమ్మెస్ చదువుతూనే తన ఆసక్తిని తనకు ఉన్నటువంటి క్రియేటివ్ టాలెంట్ ద్వారా వ్యక్తపరచడంతో అద్భుతమైన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టినట్లయితే జిల్లాకు చెందిన యువ దర్శకుడి సినిమా ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కు ఎంపిక కావడం పట్ల జిల్లా వ్యాప్తంగా పలువురు మేధావులు ఆకాష్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు భవిష్యత్తులో ఆకాష్ మరిన్ని అంతర్జాతీయ ప్రాజెక్టులు చేసి సమాజ నిర్మాణ ప్రక్రియకు భావితరాలకు ఉపయోగకరంగా ఉండే ఆవిష్కరణలు రూపొందించాలని కోరుతున్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి పై అసత్య రాతలు తగవు

-ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హితవు

-40 ఏళ్ల మచ్చలేని రాజకీయ జీవితంపై విమర్శలా?, -బీజేపీని బలపర్చేందుకే మంత్రివర్గంలో చిచ్చుకు యత్నం

-బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ డిమాండ్



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై ఏబీఎన్ రాధాకృష్ణ తన 'కొత్త పలుకు'లో రాసిన రాతలు సత్య దూరంగా ఉన్నాయని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. పత్రికా స్వేచ్ఛను అడ్డం పెట్టుకుని ప్రజా నాయకులపై బురద చల్లడం తగదని హెచ్చరించారు. గాంధీ కుటుంబం ప్రేరణతో రాజకీయాల్లోకి వచ్చిన భట్టి విక్రమార్క గత 40 ఏళ్లుగా సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని నూతి సత్యనారాయణ గౌడ్ గుర్తు చేశారు. "దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ గా తెలంగాణ ఏర్పాటులో భట్టి కీలక పాత్ర పోషించారు. మచ్చలేని రాజకీయ చరిత్ర కలిగిన అటువంటి నాయకుడిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు.తెలుగుదేశం పార్టీతో పొత్తులో ఉన్న బీజేపీని తెలంగాణలో బలపరచాలనే దురుద్దేశంతోనే ఏబీఎన్ ఇటువంటి అసత్య కథనాలు రాస్తున్నదని అర్థమవుతుందన్నారు. కావాలని రాష్ట్ర మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు సృష్టించి, ప్రభుత్వంపై అస్థిరత కల్పించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి వ్యవహారంలో వాస్తవాలు తెలుసుకోకుండా కల్పిత గాథలు రాయడం తెలంగాణ సమాజాన్ని కించపరచడమేనన్నారు. భట్టి విక్రమార్క మల్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలం కలిగిన వ్యక్తి అని, ఉప ముఖ్యమంత్రిగా,ఆర్థిక శాఖా మాత్యులుగా, ఇంధన శాఖా మాత్యులుగా బాధ్యతో నిర్వహిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలోపెట్టి ఉద్యోగులకు 01 వ తారీఖున జీతాలు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర జి డీ పి అభివృద్ధిని పెంచుకుంటూ వస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ,మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అనేక విధాలుగా మహిళలకు బ్యాంకు రుణాలు, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమపథకాలను ప్రవేశ పెడుతున్నారని,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని అనేక ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు, వైద్యాభివృద్ధికి 100 పడకల ఆస్పత్రులు నిర్మిస్తున్నారని, అటువంటి నిస్వార్థ నేతపై అసత్య ఆరోపణలు రాయడం సూర్యునిపై ఉమ్మి వేసిన చందంగా ఉన్నదని అన్నారు."గతంలో కేసీఆర్ ప్రభుత్వం మీ పత్రికను నిషేధించినప్పుడు కాంగ్రెస్ పార్టీ మీకు అండగా నిలబడింది. ఈ రోజు అదే పార్టీకి మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు. మీ చానల్ కు, ఇతర మీడియా సంస్థలకు ఉన్న వ్యక్తిగత తగాదాలను కాంగ్రెస్ పార్టీకి అంట కట్టడం సరికాదన్నారు .తెలంగాణ సమాజం హర్షించని విధంగా, కేవలం మీ అనుకూల వ్యక్తులను బలపరిచేందుకు రాసే రాతలను కాంగ్రెస్ కార్యకర్తలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా అవాస్తవాలు రాయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు. 18 న జరిగిన ముఖ్యమంత్రి ఖమ్మం పర్యటనను విజయంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు,శ్రేణులు అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# ఐద్వా అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి...

మెరుగు రమణ,బండి పద్మ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ ఈనెల 25 తేదీన హైదరాబాదులో జరిగే ఐద్వా అఖిలభారత 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మెరుగు రమణ,బండి పద్మ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవనంలో ఐద్వా పాలేరు డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం బెల్లం లక్ష్మీ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ...మహిళా సమస్యలపై అలుపెరగకుండా పోరాటాలు చేసే సంఘం ఐద్వా మాత్రమేనన్నారు. ఐద్వా పోరాట ఫలితంగా సాధించిన విజయాలను శ్రేణులకు వివరించారు.ఇంటికో మహిళ చొప్పున ఐద్వా జాతీయ మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.బిజెపి అధికారం చేపట్టిన 11 ఏళ్లల్లో మహిళలపై జరిగిన దాడులను, అత్యాచారాలను,హత్యలను వివరించారు.మహిళలంతా కుల,మత,ప్రాంత, భాషలకు అతీతంగా ఏకమై మతోన్మాద శక్తులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దొండేటి సుగుణమ్మ,పెండ్యాల సుమతి,నాయకురాళ్లు ధనియాకుల గాయత్రి, బలుసు ప్రమీల,ఏటుకూరి పద్మ,సుజాత,నంబూరి మంగ,వేగినాటి మంగతాయి,బత్తినేని లక్ష్మీ,సావిత్రి,సైదమ్మ,ఉష,సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరుపాడులో మొదటి పాలకవర్గ సమావేశం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరుపాడు పంచాయతీలో సర్పంచ్ పుచ్చకాయల శ్రీదేవి అధ్యక్షతన సోమవారం మొదటి పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీదేవి రైతులను కోతుల బెడద నుంచి రక్షించేందుకు కోతులను పట్టాలని తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై పాలకవర్గం ఏక అభిప్రాయంగా తీర్మానించడంతో ఆమోదించేందుకు జిల్లా కలెక్టర్ కు పంపించారు. అలాగే గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై సర్పంచ్ చర్చించారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు సుభద్ర , వార్డు మెంబర్లు జూకంటి పుష్పవతి, ఎలటూరి నాగమణి, కర్లం అరుణ గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

# మడత దంపతుల రంగ ప్రవేశం కాంగ్రెస్ లోకేనా...??

- ఉత్కంఠ గా ఎదురుచూస్తున్న పట్టణ ప్రజానికం
- కాంగ్రెస్ నుండే ఆహ్వానం అందవచ్చునని కార్యకర్తల మనోభావాలు




ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–గత కొంతకాలంగా స్తబ్దతగా ఉన్న పురపాలక మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ దంపతులను త్వరలోనే కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించవచ్చునని ఊహాగానాలు వెలువడుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ వెలువడిన మరు క్షణం నుండి పట్టణంలో చర్చ మొదలైంది. ఈ మున్సిపల్ ఎన్నికల్లో వెంకట్ గౌడ్ సతీమణి రమకు చైర్మన్ రిజర్వేషన్ అనుకూలంగా రావడంతో కాంగ్రెస్ పార్టీలోనే చేరుతారన్న ఊహగానాలు మిన్నంటాయి. శాసనసభ్యులు కోరం కనకయ్య కు వెంకట్ గౌడుకు మధ్య ఉన్న సన్నిహిత సంబంధాల దృశ్య త్వరలోనే వీరిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించవచ్చునని ఊహగానాలు వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం కూడా 24 వార్డుల్లో ప్రజలతో సంబంధం కలిగిన సమర్ధవంతమైన వ్యక్తినే ఈసారి చైర్మన్ అభ్యర్థిగా ఖరారు చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు గతంలో మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన మడత రమ ఎనిమిదవ వార్డు నుండి సునాయాసనంగా గెలుస్తుంది కాబట్టి ఆమెనే చైర్మన్ పీఠం ఎక్కించాలని కూడా కాంగ్రెస్‌లో ఒక వర్గం బలంగా భావిస్తున్నది. ఇదిలా ఉండగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళ కు రిజర్వేషన్ పోవడంతో ఎమ్మెల్యే అనుచర వర్గం తోపాటు ఆర్థిక పరిపూర్ణత గల బిగ్ షాట్లు కూడా గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికీ పురపాలకంలో అనుభవం ఉన్న,లేదా ప్రజాక్షేత్రంలో పనిచేసిన వ్యక్తికే పార్టీ టికెట్ ఇవ్వాలని మరికొందరు భావిస్తున్నారు.


# నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ అచంచల యోధుడు

- అక్కిరాజు గణేష్
- పార్టీ కోసం జీవించిన నాయకుడు పదవులకన్నా సిద్ధాంతాలకే అంకితమైన నిజమైన కాంగ్రెస్ కార్యకర్త





అక్కిరాజు గణేష్



**ఇల్లెందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** రాజకీయాలు పదవుల కోసం కాదు అధికారాల కోసం కాదౌత్యాగం కోసం, సిద్ధాంతాల కోసం, ప్రజల కోసం అని నమ్మి, ఆ నమ్మకాన్ని జీవితాంతం ఆచరణలో పెట్టిన అరుదైన కాంగ్రెస్ యోధుడు అక్కిరాజు గణేష్.నాలుగు దశాబ్దాలుగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీనే తన శ్వాసగా, తన కుటుంబంగా భావిస్తూ, పార్టీ బలోపేతమే తన జీవిత లక్ష్యంగా రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న నిబద్ధ నాయకుడు ఆయన.ఇందిరాగాంధీ త్యాగస్ఫూర్తి, కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య పోరాట చరిత్ర, పేదల పక్షాన నిలిచిన విధానాలే ఆయన రాజకీయ ప్రేరణ.“కాంగ్రెస్ బలపడితేనే దేశం బాగుపడుతుందౌప్రజలు బాగుపడతారు”అనే నమ్మకమే ఆయన రాజకీయ జీవన సూత్రం.విద్యార్థి ఉద్యమాల నుంచే మొదలైన పోరాట పంథా..1985లో ఎన్ ఎస్ యు ఐ ద్వారా రాజకీయ రంగప్రవేశం చేసిన అక్కిరాజు గణేష్, విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ భావజాలాన్ని యువతలో బలంగా నాటారు. కళాశాల ఉద్యమాల నుంచి జిల్లా స్థాయి రాజకీయ పోరాటాల వరకు ముందుండి నడిపిస్తూ, యువతను పార్టీ వైపు తిప్పిన నాయకుడిగా గుర్తింపు పొందారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి వెన్నెముక 1987 ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో సర్దార్ జలగవెంగళరావు గెలుపు కోసం గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేశారు.1991లో పీవీ రంగయ్య నాయుడు విజయం కోసం రాత్రింబగళ్ళు శ్రమించారు. రేణుకా చౌదరి, నాదెండ్ల భాస్కర్ రావు, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోరిక బలరాం నాయక్ ల విజయాల వెనుక నిలిచిన నిశ్శబ్ద శక్తిగా ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచాయి.ఇల్లెందులో కాంగ్రెస్‌కు అడ్డుగోడ 1989, 1994 అసెంబ్లీ ఎన్నికల్లో బానోత్ సోమ్లా నాయక్ విజయానికి గుండాల, కారేపల్లి మండలాల్లో గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించారు.అప్పటి నుంచి ఈనాటివరకు కాంగ్రెస్ అభ్యర్థి ఓటమే తన ఓటమిగా భావించని స్థాయిలో పార్టీ కోసం అంకితమయ్యారు.కష్టకాలాల్లోనూ, ఓటముల్లోనూ, రాజకీయ ఒడిదుడుకుల్లోనూ కాంగ్రెస్ జెండాను వదలని అచంచల నాయకుడు అక్కిరాజు గణేష్.ఐదు సార్లు ఎమ్మెల్యే విజయానికి ప్రత్యక్ష కారకుడు ఇల్లెందు నియోజకవర్గంలో బానోత్ సోమ్లా నాయక్, భూక్య దళ్ సింగ్ నాయక్ ఎన్నికల్లో కీలకంగా పనిచేశారు.ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య ఐదు విజయాల్లో ప్రత్యక్ష పాత్ర పోషించిన కాంగ్రెస్ సైనికుడిగా గుర్తింపు పొందారు.పోలింగ్ రోజు నిర్వహణ నుంచి కార్యకర్తల సమన్వయం వరకు, ప్రతి దశలో ఆయన పని పార్టీకి బలమైన ఆయుధంగా నిలిచింది.పదవిని కాదు పార్టీని ఎంచుకున్న నాయకుడు 1995 మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయమన్నా, వ్యక్తిగత ప్రయోజనాలకన్నా పార్టీ ఐక్యతే ముఖ్యం అని భావించి ఆ అవకాశాన్ని త్యాగం చేశారు.ఇది ఆయన రాజకీయ నైతికతకు అద్దం పడుతుంది.కాలినడకన పోరాటరౌ సైకిల్‌పై ప్రచారరౌ జైల్ల వరకూ ఉద్యమాలు సరైన రహదారులు లేని రోజుల్లో కాలినడకన, సైకిల్‌పై గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధి కోసం శ్రమించారు.తెలుగుదేశం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేసి అరెస్టులు ఎదుర్కొన్నారు.విద్యుత్ ఉద్యమాల్లో నిరాహార దీక్షలు చేపట్టి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు.

–ప్రజాసేవే అసలు రాజకీయ లక్ష్యం

స్వర్గీయ రామ్‌రెడ్డి వెంకట్ రెడ్డి (మాజీ మంత్రి) నాయకత్వంలో, అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి సహకారంతో ఇల్లెందు మండలంలోని అనేక గ్రామాలకురహదారులు, మంచినీటి పథకాలు, వాటర్ ట్యాంకులు మంజూరు చేయించడంలో కీలకంగా వ్యవహరించారు.నిజమైన కాంగ్రెస్ యోధుడు తండ్రి సింగరేణి ఉద్యమ వారసత్వాన్ని పక్కనపెట్టి, పార్టీనే తన జీవితం, తన కుటుంబంగా భావిస్తూ నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ కోసం జీవించిన నాయకుడు అక్కిరాజు గణేష్.కాలం మారినౌరాజకీయాలు మారినౌసిద్ధాంతం మారని కాంగ్రెస్ యోధుడు ఆయన.

# కరివారిగూడెంలో పారిశుధ్య పనులు ముమ్మరం

–పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న సర్పంచ్ దుర్గా భీమారావు
–హై మాస్ట్ లైట్ ఏర్పాటుకు భూమి పూజ
–గ్రామ పంచాయతీ పరిధిలో నర్సరీ ప్రారంభం





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–మండలంలోని కరివారిగూడెం గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులను గ్రామ సర్పంచ్ బోడా దుర్గా భీమారావు పర్యవేక్షణలో ముమ్మరంగా జరుగుతున్నాయి.గ్రామంలోని వీధులు,డ్రైనేజీ ల్లోని పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి శుభ్రం చేస్తున్నారు.పారిశుధ్య పనులను సర్పంచ్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.కరివారిగూడెం గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయం ప్రధాన కూడలి వద్ద ఎస్సిసిఎల్ ఫండ్స్ తొ ఏర్పాటు చేయనున్న హైమాస్ట్ లైట్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు.అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీని సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. తమ గ్రామ పంచాయతీని స్వచ్ఛత తొ ఉంచాలన్నదే తన లక్ష్యమని సర్పంచ్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని సర్పంచ్ దుర్గా భీమారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జె శాలిని,ఉప సర్పంచ్ ఇర్ల నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడా భీమారావు,తోట శ్రీనివాసరావు,లక్ష్మి నారాయణ,టిడిపి నాయకులు వడ్డె వెంకటనారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ హరికిషన్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

–డాక్టర్ ప్రతాప్

మణుగూరు ఆర్‌సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)– గర్భిణీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ప్రతాప్ సూచించారు.సోమవారం పినపాక పీహెచ్‌సీలో గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి అవసరమైన వైద్య పరీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భధారణ కాలంలో సమతుల ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో కీలకమన్నారు.తగినంత విశ్రాంతి,ఐరన్––ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం, తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.తల్లి ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే శిశువు శారీరక,మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పశువులను అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు..

## -పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## - సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** పశువులను అక్రమంగా రవాణా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశామని సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని వెంకటాపురం క్రాస్ రోడ్ వద్ద సోమవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అశోకా లైలాండ్ మినీ ట్రక్కును తనిఖీ చేయగా ఆ వాహనంలో 6 లేగ ఆవు దూడలను ఉన్నట్లు గుర్తించామని , ఆ వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులను విచారించగా మండల పరిసరాల గ్రామాల్లో రైతుల వద్ద నుండి తక్కువ ధరకు లేగ దూడలను కొనుగోలు చేసి వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరు సంత ద్వారా హైదరాబాద్ కబేళాలకు సంబంధించిన వ్యాపారులకు అధిక ధరలకు విక్రయిస్తు



న్నామని తెలిపారు . ఆ మినీ ట్రక్కును పోలీస్ స్టేషన్ కు తరలించి, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, 6 లేగ ఆవు దూడలను పాల్వంచ గోశాలకు తరలించామన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎసఐ వతీచ ప్రసాద్, కానిస్టేబుల్ కృష్ణ ఉన్నారు.

# కనక దుర్గాదేవిని దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ నేత దొండపాటి వాసు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు) సోమవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. బెంగళూరు నుంచి వచ్చిన తన మిత్రులు గజేంద్ర, వెంకటేష్,ప్రకాష్ లతో కలిసి కనక దుర్గాదేవిని దర్శించుకుని,దైవ సేవలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయించారు.పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రి అమ్మవారి సన్నిధిలో గడిపారు. 2026 నూతన సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ శాంతులు,ఆయు ఆరోగ్యాలు,పాడిపంటలు సమృద్ధి గా పండి సంతోషంగా ఉండాలని,అమ్మ వారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ప్రార్థించినట్లు వాసు చెప్పారు.

# మున్సిపాలిటీలో సీపీఎం అభ్యర్థులను గెలిపించండి...

## -సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** ఖమ్మం రూరల్‌నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల నాయకులు తోట పెద్ద వెంకటరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ... ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సీపీఎం అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ ఏర్పడడంతో పేద ప్రజలు ఉపాధి హామీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కొంతమంది తమ స్వార్థ రాజకీయాల కోసం మున్సిపాలిటీ ఏర్పాటు చేయడం జరిగిందని,పేద ప్రజలు ఎక్కువగా నివసించే గ్రామాలు మున్సిపాలిటీగా ఏర్పడటంతో అధిక పన్నులు కట్టలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది సీపీఎం మాత్రమేనన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల




కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, పొన్నెకంటి సంగయ్య, పెరుమళ్ళపల్లి మోహన్ రావు,నందిగామ కృష్ణ,చామకూరి రవీందర్,ఏటుకూరి ప్రసాదరావు, భూక్య నాగేశ్వరరావు ,పెండ్యాల సుమతి,పద్మ,పెంట్యాల నాగేశ్వరరావు, చావా నాగేశ్వరరావు, జింక బాలరాజు,దగ్గుపాటి వైకుంఠం,రేగళ్ల రాములు,దండగల రాంబాబు,జి.నాగయ్య,పగిడిపల్లి ఉపేందర్,కస్తల అంటోనీ,గోగుల శ్రీనివాసరావు,నాగాటి రాంబాబు,సాల్వే ముత్తయ్య ,కుమ్మరి కుంట్ల శ్రీనివాసరావు, మోరబోయిన పుల్లయ్య,దొడ్డ వెంకటప్ప య్య,నంబూరి నారాయణరావు,సాల్వే ముత్తయ్య,గొడ్డుగొర్ల బుచ్చిరాములు,నందిగామ నాగరాజు,వేల్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానించిన పిహెచ్ సి వైద్యులు

**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**



మండలపరిధిలోని లోతు వాగు అశోక్ నగర్, శ్రీ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ను లోతువాగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి) వైద్యులు, ఆశా కార్యకర్తలు సోమవారం ఘనంగా సన్మానించారు.గ్రామంలో ఆరోగ్య సేవల, అభివృద్ధికి సర్పంచ్, ఉపసర్పంచ్‌లు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో గ్రామపాలన ప్రతినిధుల పాత్ర కీలకమని, భవిష్యత్తులో కూడా సమన్వయంతో సేవలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# "సూర్య" ఎఫెక్ట్ భగీరథ పైపుకు మరమ్మత్తులు

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మిషన్ భగీరథ నీరు నేలపాలు అనే శీర్షిక కథనం ఆదివారం సూర్య దినపత్రికలో ప్రచురించగా సోమవారం సంబంధిత భగీరథ అధికారులు జేఈ సతీష్ స్పందించి వారి ఆదేశాల మేరకు భగీరథ సిబ్బంది లీకేజైన పైపుకు మరమ్మత్తులు చేశారు


సూర్య
19 Jan 2026 - Page 12
మిషన్ భగీరథ నీరు నేలపాలు

# పేదలకు అండ ఎర్రజెండా...

## 50 కేజీల బియ్యం వితరణ..



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** ఖమ్మం రూరల్ మండలంలోని కస్నాతండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గుడిపాటి ఆదమ్మ తీవ్ర ఇబ్బందుల్లో ఉండటంతో విషయం తెలుసుకున్న సీపీఎం పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు భూక్య నాగేశ్వరరావు సోమవారం 50 కిలోల బియ్యం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును పలువురు అభినందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ...కష్టజీవులకు ఎల్లప్పుడూ అండగా ఉండేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు.ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అవిరేణి నాగరాజు,నాయకులు ఊరుబండి చంద్రయ్య, మారుతి ఉపేందర్, బొంగరాల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అవిరేణి గురవయ్య,మారుతి ఉపేందర్,ఐద్వా డివిజన్ నాయకురాలు భూక్య సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తురకగూడెం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

**కూసుమంచి:సూర్య మేజర్ న్యూస్:**




పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం తురకగూడెం గ్రామం బిఆరఎవతీచస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్ష డాక్టర్ బొల్లం శ్రీను కొన్ని రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్ తో చనిపోయిన విషయం తెలిసిందే అది తెలుసుకున్న కందాళ బొల్లం శ్రీను కుటుంబాన్ని ఆదుకుంటామని వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మరియు దేవరశెట్టి సత్యనారాయణ ,కన్నెబోయిన వీరభద్రం వారి కుటుంబాలని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి భరోసా ఇచ్చిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో తురకగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి కన్నెబోయిన లింగయ్య, ఉదయ్ , కిరణ్, మంగయ్య, పిట్టయ్య,రామారావు, వీరేందర్, అశోక్,నరేందర్, బొల్లం బాలకృష్ణ, బొల్లం నాగరాజు, బొల్లం శ్రీనివాస్ ,బొల్లం పిట్టయ్య, బయ్య వెంకన్న , జీడయ్య, రెడ్డెబోయిన రామారావు, కన్నెబోయిన శ్రీను,బొల్లం మల్సూర్, కొమ్ము వెంకటేశ్వర్లు, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, కన్నెబోయిన సురేష్, బొల్లం లింగయ్య, వినయ్ కుమార్,రెడ్డిబోయిన పుల్లారావు, బుర్ర శివ సాయి జూలూరి వీరస్వామి, కన్నెబోయిన నరేష్, మరియు కూసుమంచి మండల పార

సూర్య
www.suryaa.com
మంగళవారం 20 జనవరి 2026

# మహిళలు ఆత్మ గౌరవంగా జీవించేలా వడ్డీ లేని రుణాల కార్యక్రమం అమలు.....

**-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**
**-మహిళలు వ్యాపారులు చేసి ఆర్థికంగా ఎదగాలి**
**-మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటు**
**-100 పడకల ఆసుపత్రి ప్రారంభించి, మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మహిళలు ఆత్మ గౌరవంగా జీవించేలా వడ్డీ లేని రుణాల కార్యక్రమం అమలు జరుగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు .డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం మధిరలో 34 కోట్లతో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించి, ఆసుపత్రిలోని సర్జికల్ కన్సల్టేషన్ రూమ్, ఆర్థోపెడిక్ రిసెప్షన్ రిజిస్ట్రేషన్, శానిటేషన్ వర్క్ డిస్పెన్సరీ, క్యాజువాలిటీ డయాలసిస్ కాంప్లెక్స్, బయో మెడికల్ వేస్ట్ రూమ్, లేబర్ బ్లాక్ రూమ్స్, ఎమర్జెన్సీ వార్డు లను డిప్యూటీ సీఎం పరిశీలించి, డయాలసిస్ మెషిన్ ను ప్రారంభించారు.అనంతరం రెడ్డి ఫంక్షన్ హాల్లో మహిళా శక్తి సభ్యులకు వడ్డీ లేని రుణాలను డిప్యూటీ సీఎం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో మహిళలకు 5 వేల కోట్ల రూపాయల రుణాలను నేడు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కుటుంబ అవసరాలకు, వ్యాపారాల నిమిత్తం డబ్బును వినియోగించుకునే మహిళలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం గొప్పతనం తెలుస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. స్వయం సహాయక మహిళ సంఘాలలో అధికంగా పేదలు, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు అధికంగా ఉంటారని అన్నారు. ఎస్.హెచ్.జి లు లేని పక్షంలో పిల్లల చదువులకు,అనారోగ్య సమస్యలకు, అత్యవసర పరిస్థితులకు బయట అధిక వడ్డీకి రుణాలు తీసుకునే దుస్థితి ఉండేదని, అటువంటి పరిస్థితుల నుంచి మహిళలను బయటకు తీసుకుని వచ్చేందుకు ఆనాడు వైయస్సార్ వడ్డి లేని రుణాల కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు.మహిళలు ఆత్మ గౌరవంతో జీవించేలా స్వయం సహాయక సంఘాలు ఉపయోగ పడుతున్నాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు వడ్డి లేని రుణాల కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చర్చించి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని మరోసారి ప్రారంభించామని అన్నారు.





గ్రామీణ ప్రాంతాల్లో 21 వేల కోట్ల రూపాయలకు సంబంధించిన వడ్డీ లేని రుణాలు సొమ్ము మహిళా సంఘాలకు చెక్కుల ద్వారా అందించామని, నేడు పట్టణ ప్రాంతంలోని సంఘాలకు మరో 5 వేల కోట్ల రుణాలకు సంబంధించి సొమ్మును అందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. వడ్డీ లేని రుణాలతో స్వయం సహాయక మహిళా సంఘాలు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళా సంఘాలు వ్యాపారం చేయడంలో సంపూర్ణ సహకారం జిల్లా యంత్రాంగం అందించాలని, లాభదాయకమైన వ్యాపారం, మార్కెటింగ్ అవకాశాలు, ఉత్పత్తి నైపుణ్యాలు వంటి అన్ని అంశాలలో సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు.ఉత్పత్తి రంగంలో మహిళలు కీలకపాత్ర పోషించాలని ప్రభుత్వం భావిస్తున్నదని, అందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు మధిర సెంటర్ లో ఎన్జీవోల సమన్వయంతో ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా చిన్న, సూక్ష్మ కుటీర పరిశ్రమల పార్క్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉత్పత్తి చేసిన కరెంటు ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వం పరంగా ఉన్న క్యాంటీన్ లను ఇందిరమ్మ క్యాంటీన్ పేరిట మహిళా సంఘాలకు అందించామని అన్నారు. ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు కూడా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మధిర పట్టణంలో మహిళా సంఘాల కోసం ప్రత్యేక అధికారిని నియమించామని తెలిపారు. మధిర పట్టణంలో ప్రస్తుతం 5688 మంది మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, మరో 5000 మంది మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరాలని, కనీసం 10 వేల మంది మహిళలతో మధిర పట్టణంలో మహిళా సంఘాలలో చేరాలని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళా సంఘాలు అమూల్ వంటి పెద్ద సంస్థలకు ధీటుగా 40 వేల మంది మహిళలతో ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మధిర పట్టణానికి సమీపంలో అభివృద్ధి చేస్తున్న పరిశ్రమల పార్క్ లో మహిళ వ్యాపారులకు ప్రత్యేకంగా భూమి కేటాయింపు చేస్తామని అన్నారు. వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా అవసరమైన శిక్షణ, బ్యాంకుల ద్వారా రుణాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని అన్నారు.లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మధిర పట్టణ పరిధిలో కోటి 86 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు ప్రభుత్వం నేడు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు మంచి లాభదాయకమైన వ్యాపార యూనిట్లు స్థాపించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.






గ్రామీణ ప్రాంతాల మాదిరిగానే పట్టణ ప్రాంతాలలో కూడా వడ్డి లేని రుణాలు కార్యక్రమం అమలు అవుతుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం వినూత్నమైన కార్యక్రమం చేపట్టిందని, స్వశక్తి మహిళా సంఘాల ద్వారా ఖమ్మం మహిళా మార్ట్ ఏర్పాటు చేసి నెలకు 50 వేల వరకు లాభం సంపాదిస్తున్నారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ విద్యా సంస్థల నిర్వహణ, అభివృద్ధి పనులు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడం మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఖమ్మం రేంజ్ డి.ఎస్పీ వై.రమేష్‌కు నగదు బహుమతి




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా ఐపీఎస్ , 2025--2026 సంవత్సరానికి గాను రాష్ట్రంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఖమ్మం రేంజ్?ను అభినందించారు. ఈ సందర్భంగా ఖమ్మం రేంజ్?కు చెందిన డిఎస్పీ శ్రీ వై. రమేష్ కు నగదు బహుమతి అందజేశారు. వై. రమేష్ డిఎస్పీ సమర్థ నాయకత్వం, అవినీతి నిర్మూలనకు చేసిన కృషి, సమన్వయంతో కూడిన దర్యాప్తు విధానాలు ప్రజల్లో అవగాహన కల్పించిన విధానం వల్ల ఖమ్మం రేంజ్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిందని డీజీ ప్రశంసించారు.ఈ విజయానికి ఖమ్మం రేంజ్?లోని ఏసీబీ అధికారులు, సిబ్బంది అందరి అంకితభావం, కష్టపడి పనిచేసిన తీరే కారణమని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీ వై. రమేష్ , ఖమ్మం రేంజ్ సిబ్బందిని డైరెక్టర్ జనరల్ ప్రత్యేకంగా అభినందించారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**మధిర, సూర్య మేజర్ న్యూస్**
నన్నెబోయిన గోపి రాజ్ పుట్టినరోజు సందర్భంగా వారి ధర్మపత్ని సహకారంతో సోమవారం మధిర ఆదరణ సేవ ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన నన్నెబోయిన గోపి రాజ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలండర్ ఆవిష్కరణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగస్తుల 2026 క్యాలెండర్ ను జెసి శ్రీనివాస్ రెడ్డి డిఆరచవతీతీచ సునీల్ రెడ్డి గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బిక్కు కార్యదర్శి కె వెంకటరమణ గౌరవ అధ్యక్షులు వెంకన్న సొసైటీ అధ్యక్షులు కోడి లింగయ్య అయ్యారు రాష్ట్ర నాయకురాలు అంజమ్మ ఓదెలు కృష్ణయ్య సీతారాములు బుర్రి వెంకన్న కనకారావు షఫీ నాలుగో తరగతి సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు...

**-బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..**
**-బిఆర్ఎస్ పార్టీలో చేరిన వైరా మున్సిపాలిటీ రెండవ వార్డుకు చెందిన పలు కాంగ్రెస్ కుటుంబాలు**

**వైరా - సూర్యా మేజర్ న్యూస్...**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు తిరుపతి శ్రీను తో పాటు పలు కుటుంబాలు సోమవారం హైదరాబాద్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారికి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈమధ్య జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక సీట్లు సాధించిందని కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలు నెరవేర్చలేక పోయిందని ప్రజల్లోకి వెళ్లలేక పోతున్నామని రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఉన్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీ నుండి చేరుతున్నామని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆరచవతీతీచస జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు,బిఆర్ఎస్ వైరా మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు,మద్దేల రవి, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని ప్రసాద్,మేదరమెట్ల రాము, వజినేపల్లి చక్రవర్తి, ఏదునూరి శ్రీను,వేముల రవి,బత్తుల లింగారావు,బత్తుల వెంకటేష్,వేముల శివ క్రీష్ణా,,దేవళ్ళ శ్రీను,తమ్మిశెట్టి నరేష్, బత్తుల ఉపెందర్,వల్లేపు శ్రీను,వేముల శ్రీను,బండారు శ్రీనివాస్,తిరుపతి రవి,పల్లపు రాంబాబు,దేవళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి

### -ఖమ్మం రూరల్ ఏసీపీ

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ మండల్ లో రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ఖమ్మం రూరల్ ఏసీపి తిరుపతిరెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. పది రోజుల ప్రణాళికతో కార్యాచరణ ఈ అవగాహన కార్యక్రమాన్ని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా, పది రోజులపాటు నిరంతరంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రత నిబంధనలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించామని చెప్పారు. భవిష్యత్తులో వాహనాలు నడిపే వారే ఈ యువత కావడంతో, ఇప్పుడే అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటూనే, అవగాహన ద్వారా మార్పు తీసుకురావాలని పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జైలు శిక్ష, జరిమానాలు తప్పవని, ప్రాణాలకు విలువ కట్టలేమని ప్రజలు గ్రహించాలని ఆయన అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులతో, గాయపడిన బాధితులతో నేరుగా మాట్లాడుతున్నామని తెలిపారు. వారి అనుభవాలు, బాధలు వింటే ఎవరి హృదయమైనా కదిలిపోతుందని, ఇది ప్రజల్లో ఆలోచన మార్పుకు దోహదపడుతుందని చెప్పారు. ఈ ప్రత్యక్ష సంభాషణల ద్వారా ప్రజల్లో బాధ్యత భావం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే విజయం ఈ కార్యక్రమంలో పోలీసులు మాత్రమే కాకుండా మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, డ్రైవర్లు, రైతులు, వ్యాపారులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములుగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.




# మద్యంపై మారని ప్రభుత్వ తీరు

### -సిపిఐ నాయకులు కె. నారాయణ

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

మద్యం అమ్మకాలను ఆదాయ వనరులుగా చూస్తూ ప్రజలను దోచుకుంటున్నారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డాఎం కె. నారాయణ తెలిపారు. సోమవారం ఖమ్మంలో వైన్ షాపులను ఆయన సందర్శించారు. ప్రభుత్వాలు మారిన లిక్కర్ పాలసీలో మాత్రం మార్పులు రావడం లేదన్నారు. గత ప్రభుత్వాల కంటే లిక్కర్ ద్వారా ప్రస్తుత ప్రభుత్వాలు మరింత ఆదాయాన్ని సంపాదించాలని ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన బెల్ట్ పులను -ఎత్తివేస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు ఆ హామీని మరిచిపోయారని నారాయణ తెలిపారు. లక్ష రూపాయల డిపాజిట్ సొమ్మును ఈ ప్రభుత్వం పెంచిందని బెల్ట్ షాపులను కూడా ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. బార్ షాపుల వద్ద మద్యం వ్యాపారాలను పెంచుకునేందుకు ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారని మద్యం దుకాణాల పక్కనే బార్లను తలపించే రీతిలో సిట్టింగ్లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు. కుటుంబాలు ఛిద్రమవుతున్న పాలకులకు పట్టడం లేదని -ఆయన తెలిపారు. మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకునే పద్ధతిని ప్రభుత్వాలు విడనాడాలని నారాయణ డిమాండ్ చేశారు.మద్యాన్ని కూడా అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారన్నారు. మద్యం దుకాణాల్లో విక్రయించాల్సిన మద్యాన్ని బెల్ట్ షాపుల్లో ఉంచి ఎంఆర్పి కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారని ఒక్కో బాటిల్పై రూ. 25ల నుంచి రూ. 50ల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నారాయణ వెంట సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, రావి శివరామకృష్ణ, సిపిఐ నాయకులు మదుపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



## వంకాయల పాటి రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆద్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



వంకాయలపాటి రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ వారు కోయచలక గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది వంకాయలపాటి రంగయ్య జ్ఞాపకార్థంగా విద్యార్థిని విద్యార్థులకు వారి కుమారుడైన వంకాయలపాటి కిరణ్ రమాదేవి పదవ తరగతి చివరి పరీక్షలు అయ్యేవరకు ఈ కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచచవతీచం శిరీష కోయిచలక ఉప సర్పంచ్ మాదంశెట్టి హనుమంతరావు రేగులచలక కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎండపల్లి వెంకటేష్ స్కూలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది

## భాగ్యనగర్ సర్పంచ్‌ను సన్మానించిన అధికారులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి జనవరి 19ఊమండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయితీ సర్పంచ్ బానోత్ హీరాలాల్‌ను మండల విద్యాధికారి దుగ్గిరాల జయరాజ్ సన్మానించారు. సోమవారం మండల వనరుల కేంద్రానికి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన సర్పంచ్?ను హిరాలాల్?ను స్వాగతం పలికిన అధికారులు శాలవతో సన్మానించారు. ఈసందర్భంగా భాగ్యనగర్?తండా గ్రామపంచాయతీలోని పాఠశాలలో సమస్యలను ఎంఈవో వివరించారు. పాఠశాలలో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్ళి పరిష్కరించాలని సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు వాంకుడోత్ గాంధీ, రాంబాబు, ఉపాధ్యాయులు బానోత్ శ్యామ్, లావుజ్యా లక్ష్మణ్ తదితరులు పాల్గన్నారు.

## సమాజంలో స్వేచ్ఛా సమానత్వంకోసం పోరాటం..

### – సింగరేణి మండలంలోని గ్రామాల్లో ఐద్వా జెండా పండుగ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి టకారేపల్లి జనవరి 19ఊ సింగరేణి మండలంలోని మహిళలకు స్వేఛ్చా సమానత్వం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండ బోయిన ఉమావతి అన్నారు. సోమవారం కారేపల్లి మండలం మాణిక్యారం, గాంధీనగర్‌లో ఐద్వా జాతీయ మహాసభలు పురస్కరించుకోని జెండాను ఎగరవేశారు. ఈసందర్బంగా ఉమావతి మాట్లాడుతూ ఈనెల25 నుండి 28 తేదివరకు హైదారాబాద్‌లో జరుగు ఐద్వా జాతీయ మహాసభలు దేశంలో మహిళ ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నాయన్నారు. మహిళలు అన్నింటిలో ముందున్నా ఇంతా ఆర్ధిక, రాజకీయ సాంఘీక సమానత్వంలో రాలేదన్నారు. ఆశాస్త్రీయ భావాలతో మహిళలను వంటింటికే పరిమితం చేసే పాలకుల విధానాలపై చైతన్యం కావాలన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలపై సంఘటీతంగా పోరాడుదామన్నారు. ఈనెల 25న హైదరాబాద్?లో జరుగు ఐద్వా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్? కమిటీ సభ్యులు సురబాక ధనమ్మ, కేసగాని నీలిమ, మేకల స్వరూప రాణి, బానోతు సరోజ తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి కష్టం వచ్చినా బాధలు వచ్చినా మనం ఆదుకోవాలని సహాయ సహకారాలు అందించాలి..

### ఎల్లో షిప్ ఫాదర్స్

**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 19ఊమండలంలోని మోట్ల గూడెం గ్రామంలో బాబురావు ఆధ్వర్యంలో ఫెలోషిప్ మీటింగు జరిగినది. బైబిల్ వాక్యం బోధించినవారు.లాజరస్ మనమందరము ఐక్యత కలిగి ప్రేమ కలిగి కష్టములో ఉన్న వారిని బాధలో ఉన్న వారిని మనము ఆదరించి సహాయ సహకారాలు అందించాలి. మనమందరము యూనిట్ గా ఉండి దేశం కోసం ప్రజలందరి కొరకు ప్రార్థనలు చేయాలి. ప్రపంచ దేశాలు క్షేమంగా ఉంటేనే ప్రజలందరూ క్షేమంగా ఉంటారు. ప్రతిరోజు మనము ప్రార్థనలు అందరి కొరకు కుల మత భేదం లేకుండా అందర్నీ ప్రేమించి వారి కొరకు ప్రార్థనలు చేయాలి. వ్యవస్థాపక అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావు మండల సెక్రెటరీ విలియం కేరి గౌరవ అధ్యక్షులు బాబురావు పాలరాజు జాషువా జయరాజ్ త్యాగరాజ్ బాలకృష్ణ లివిస్టన్ ఉపేందర్ శాంతయ్య సుదర్శన్ అమ్మ తదితరులు పాల్గొన్నారు.